సదరన్ పవర్ డిస్ట్రిబ్యూషన్ కంపెని ఆఫ్ ఆంధ్రప్రదేశ్ లిమిటెడ్

తిరుపతి

**నుండి,**
ది చీఫ్ జనరల్ మేనేజర్ / ఆర్.ఎ.సి. & ఐ.పి.సి.
ఎ.పి.యస్.పి.డి.సి.ఎల్,
ప్రధాన కార్యాలయము,
డోర్. నెం. 19-13-65/A,
శ్రీనివాసపురం, తిరుపతి.

**కు,**
శ్రీ టి. తారాసింగ్
తూర్పు వీధి
కార్వేటినగరం
కార్వేటినగరం పోస్టు & మండలం
చిత్తూరు జిల్లా
ఫోన్ నెం. 9885003007

లేఖ.నెం.సి.జి.యమ్/ఆర్.ఎ.సి. & ఐ.పి.సి/ ఎ.పి.యస్.పి.డి.సి.ఎల్ /జియం/ఆర్.ఎ.సి / ఎఫ్.నెం. 10 /డి.నెం.25 / 24, తేది. 10 -01-2024

ఆర్యా,

**విషయము** : 2024-2025 సంవత్సరమునకు ఎ.పి.యస్.పి.డి.సి.ఎల్ యొక్క ఎ.ఆర్.ఆర్ మరియు టారిఫ్ ప్రతిపాదనలు - శ్రీ టి. తారాసింగ్, చిత్తూరు జిల్లా వారి సూచనలు మరియు అభ్యంతరముల గురించి.

**సూచిక** : శ్రీ టి. తారాసింగ్, చిత్తూరు జిల్లా వారి లేఖ తేది. 03-01-2024

*****

పై సూచికలో, ఆ॥సం॥ 2024-2025 నకు గౌరవ ఆంధ్రప్రదేశ్ విద్యుత్ నియంత్రణ మండలి వారి వద్ద ఎపిఎస్‌పిడిసిఎల్ ప్రతిపాదించిన ఎ.ఆర్.ఆర్ మరియు టారిఫ్ ప్రతిపాదనలపై శ్రీ టి. తారాసింగ్, చిత్తూరు జిల్లా వారు ఆంధ్రప్రదేశ్ విద్యుత్ నియంత్రణ మండలి వారికి పంపిన సూచనలు మరియు అభ్యంతరాలను పరిశీలించిన మీదట ఈ క్రింది విధముగా సమాధానములు డిస్కం పరిధిలో పొందుపరచడమైనది.

సర్,

1) సాధారణంగా కరెంటు సర్వీసు తీసుకొనేటపుడు లోడ్‌ననుసరించి డిపాజిట్టు చెల్లించడం జరుగుతుంది. ఒక్కసారి డిపాజిట్ చేసిన తర్వాత ఎంత కరెంటు వినియోగం చేస్తారో అన్ని యూనిట్లకు స్లాబ్‌ననుసరించి బిల్లులు చెల్లింపు చేస్తారు. అయితే వినియోగదారుడు డిపాజిట్ చేసిన తర్వాత 'మీటర్' కు ప్రతినెలా ఫిక్స్‌డ్ చార్జీలు, కస్టమర్ చార్జిలు అంటూ వేరే వేరే చార్జీలు వేయడం సమంజసం కాదు.

మీటర్ మేము వినియోగదారులు కొనుగోలు చేసి, కేబుల్ కూడా మేమే కొనుగోలు చేసి, మెయిన్ కూడా మేమే కొనుగోలుచేసి, పలక కొట్టి అన్ని ఏర్పాట్లు చేసిన తర్వాత ఎపిఎస్‌పిడిసిఎల్ వారు మీటరు తెచ్చి కనెక్షన్ ఇవ్వడం జరుగుతుంది. పోల్ నుండి మీటర్ వరకు కూడా వినియోగదారుడే భరిస్తున్నాడు. ఇన్ని ఖర్చులు పెట్టుకొన్న తర్వాత కూడా ప్రతి నెలా బిల్లుల్లో ఈ "ఫిక్స్‌డ్ చార్జిలు", "కస్టమర్ చేర్జిలు" అని బిల్లుల్లో నమోదు చేయడం దారుణం. దీనిని వెంటనే తొలగించవలెనని కోరుతున్నాను.

జ) వినియోగదారులు పోల్ నుంచి మీటరు వరకు ఉన్న లైన్ ఖర్చు మాత్రమే భరిస్తున్నాడు. పోల్ నుంచి ట్రాన్స్‌ఫార్మర్ మరియు లైన్‌లు వీటకయ్యే ఖర్చులో కొంత భాగాన్ని మాత్రమే డెవలప్‌మెంట్ చార్జీల రూపంలో వినియోగదారుడు చెల్లిస్తాడు. అందులో మిగిలిన భాగము, విద్యుత్ ఉపకేంద్రాలు ఏర్పాటు మరియు విద్యుదుత్పాదన కేంద్రాల వరకు ఉన్న ప్రసార వ్యవస్థకయ్యే ఖర్చు, విద్యుదుత్పాదన కేంద్రాల స్థిర చార్జీలలో కొంత భాగాన్ని రికవరీ చేసుకొనుటకు ఫిక్స్‌డ్ చార్జీలను విధించడం జరుగుచున్నది. కస్టమర్ చార్జీలు అనునవి బిల్లింగ్, రికార్డుల నిర్వహణ తదితర ఖర్చులను రికవరీ చేసుకొనుటకు విధించడం జరుగుచున్నది. అందువలన ఫిక్స్‌డ్ చార్జీలు మరియు కస్టమర్ చార్జీలు తొలగించవలెనను అభ్యంతరదారు వాదన సమర్ధనీయం కాదు.

2) ఎపిఎస్‌పిడిసిఎల్ కార్పొరేట్ కార్యాలయమునకు అభ్యంతర ప్రతిని ఋజువును జతపరచడమైనది. అభ్యంతరములు వ్యక్తిగతంగా విన్నవించుటకు 29-01-2024 తేదీన పుత్తూరు డి.ఇ. కార్యాలయమున 5 నిమిషాలు సమయం కేటాయించగలరు.

జ) ఇది గౌరవ కమీషన్ పరిధిలోని అంశము. గౌరవ కమీషన్ వారు ఆ॥సం॥ 2024-25నకు విద్యుచ్ఛక్తి ధరలపై బహిరంగ విచారణకు ముందుగా మీ అభ్యర్థనను పరిశీలించి మీరు హాజరు కావలసిన తేది మరియు డివిజన్ ఆఫీస్ వివరములను ఎపిఇఆర్‌సి వెబ్‌సైట్ నందు పొందుపరుస్తారు.

**చీఫ్ జనరల్ మేనేజర్ / ఆర్.ఎ.సి. & ఐ.పి.సి.**

**దీని నకలు క్రిందివారికి పంపడమైనది :**

1. ది సెక్రటరి, ఆంధ్రప్రదేశ్ విద్యుత్ నియంత్రణ మండలి (APERC), **11-4-660, 4 వ అంతస్తు, సింగరేణి భవన్, రెడ్‌హిల్స్, హైదరాబాదు**

o/c

DESPATCHED

DATE 10/1